MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 6-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాలయానికి భవిష్యత్తు కరువు..!

- మౌలిక సదుపాయాల కరువుతో రోధిస్తున్న ప్రభుత్వ పాఠశాల
- ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలో సదుపాయాల కొరత
- ఎమ్మెల్యే నివాసానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న విద్యార్థులు



**గండిపేట్, (క్రైంమిర్రర్) :**

భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాలయానికి మౌలిక సదుపాయాలు కరువయ్యాయి.. పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోయే సరికి రోజురోజుకు పరిస్థితి ధీనంగా మారుతుంది..పాఠశాలకు వచ్చే వారు దినదిన గండంగా కాలం వెల్లదీస్తున్నారు.. వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి ప్రైమరీ విద్యాలయంలో

2లో

## ఆలయ నిర్మాణం కోసం రూ. 45వేలు అందజేసిన ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండాలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి గుడికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సోమవారం తమ కార్యాలయంలో రూ. 45వేలు విరాళం అందజేశారు. ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా తన కుమారులు చెక్కును ఆర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్ కిషోర్ నాయక్ రాజు నాయక్ తదితరులు ఉన్నారు




# నార్మ్ లో అప్రకటిత రహదారి మూసివేత

- వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుసధానంగా ఉన్న రోడ్డు మూసి వేయడం సరికాదు విద్యార్థులు.
- ప్రభుత్వ రంగ సంస్థల పేరుతో మొదలైన రాజేంద్రనగర్ ప్రాంతాన్ని గడీలలో బంధించే ప్రక్రియ.
- రాజస్థాన్ రాజు ఆ రాజ్య రక్షణ ప్రాకారంగా మాదిరి ప్రహారి గేట్ల మూసివేత దోరణి కనిపిస్తుంది.
- 30 నుంచి 40 ఏళ్లుగా కొనసాగుతున్న మార్గంలో ప్రజలతోపాటు ఉద్యోగులు, విద్యార్థులకు నో అనుమతి.
- స్థానికులను ఆధార్ లేద గుర్తింపు చూసి అయినా వదలాలి: బీజేపీ నేత వై. శ్రీధర్.

2లో



# మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘన నివాళి**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** సిపిఎం పార్టీ పాలకీడు మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో , పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సందర్భంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని ఆ కాలంలో గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు .అంతేకాకుండా పదవి ఉన్నా లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని తెలిపారు .అంతేకాకుండా దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు .ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం ,నన్నెపంగా రమేష్, పరంగి కృష్ణ ,పాత కోటి వెంకటి ,మాతంగి జాన్ దేవరకొండ దేవేందర్, సామిల్, కాశయ్య భార్య బిక్షమ్మ కుమారుడు చంటి, కూతుర్లు ,అల్లుళ్లు అభిమానులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాలయానికి భవిష్యత్తు కరువు..!

మౌలిక వసతులు కరువయ్యాయి. విద్యాలయానికి కనీసం గేటు కూడా లేకపోవడంతో పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ప్రభుత్వ పాఠశాల అంటేనే ప్రతి ఒక్కరికి సదుపాయాల కొరత ఉంటుందని భావన సాధారణంగానే ఉంటుంది. ఈ పాఠశాల దుస్థితి చూస్తే అందుకు ఏ మాత్రం తీసిపోకుండా పాఠశాల ఉండడం గమనార్హం. స్థానికంగా ఎంతోమంది పేద విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పిన ఈ పాఠశాల రోజు రోజుకు సౌకర్యాల కొరతతో రోదిస్తుంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు మాత్రం కనిపించకపోవడం బాధకరం. అయితే ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతోనే స్థానికంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోచుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం విద్యార్థులకు బాత్రూంలు సరైన విధంగా లేకపోవడం, నీటి కొరత ఉండడం దీంతో విద్యార్థులు బాత్రూం వైపు వెళ్లాలంటేనే భయపడే దుస్థితి నెలకొంది. అంతేకాకుండా బాత్రూంల పై రేకులు కూడా లేకపోవడం, స్లాబ్ లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలో బాత్రూంకు వెళ్లాలంటే జంకే పరిస్థితి నెలకొన్నాయి. ఇక తరగతి గదుల్లో కనీసం విద్యార్థులకు ఫ్యాన్లు కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తుంది. ఫ్యాన్ లేకపోవడంతో తీవ్రంగా ఉక్కపోతకు విద్యార్థులు గురవుతున్నారు. ఈ సమస్యలతో నిత్యం పాఠశాల సతమతమవుతుంటే అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి ఈ పాఠశాల కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ వారికి ఈ పాఠశాలపై దృష్టి లేదని అర్థమవుతుంది. ఎమ్మెల్యే నివాసానికి కూత వేటు దూరంలో... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రైమరీ విద్యాలయంలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న పాఠశాలను పట్టించుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు మైకుల ముందు మాత్రం పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఇలాంటి పాఠశాలలను పట్టించుకోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వైఫల్యం చెందుతున్నారనేది సుస్పష్టం.



# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలో బేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196 రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.






# ఎయిమ్స్ రీ ప్రొడక్టివ్ మెడిసిన్ లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన డాక్టర్ అనూష రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఎయిమ్స్ ఢిల్లీ సూపర్ స్పెషాలిటీ రీ ప్రొడక్టివ్ మెడిసిన్ లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన డాక్టర్ అనూష రెడ్డి నీ ఆదివారం విజ్ఞాన పురి కాలనీ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీర్పేట్ విజ్ఞానపురి కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, సౌజన్య దంపతుల కూతురు ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 2024లో కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ పిజిలో డాక్టర్ అనూష రెడ్డి గోల్డ్ అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోరంజన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాములు, రఘునందన్ రావు, మణిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, సారెడ్డి వెంకటరెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రామ్మోహన్, రామిడి నర్సిరెడ్డి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# నార్మ్ లో అప్రకటిత రహదారి మూసివేత

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల్లో వెలసిన కొన్ని కేంద్ర ప్రభుత్వ పరిశోధ, బోధన సంస్థలు తమకు తాముగా స్వతంత్ర రాజ్యాలుగా మారుతున్నాయి. ఆంధ్ర పాలకుల చేతుల్లో మగ్గిన తెలంగాణను ఆ గడీలను బద్దలు కొట్టి స్వరాష్ట్రం సాధించుకున్న -మన గడ్డ పై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పేరుతో రాజేంద్రనగర్ ప్రాంతాన్ని తాజాగా గడీలలో బంధించే ప్రక్రియ ప్రారంభం అయింది. ఫలితంగా ఇక్కడే పుట్టి పెరిగిన వారితో పాటు ఇక్కడి వివిధ ప్రభుత్వ రంగం సంస్థలలో ఉద్యోగాలు చేసే వారు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములకు అనుసందానంగా ఉన్న రహదారి మార్గాలు మూసుకు పోతుండడం ఆందోళనకర పరిస్థితి అనే చెప్పాలి. ప్రస్తుతం ఓ సంస్థ రెండు వైపుల గేట్లను మూసివేసి ఆ ప్రాంగాణం నలువైపులా ఉన్న ప్రభుత్వ రంగం సంస్థలు, కార్యాలయాలు, విద్యా సంస్థలకు విద్యార్థులు, ఉద్యోగులు కూడా వెళ్లకుండా అప్రకటిత నిషేధం విధించింది. సర్కిల్ పరిధిలోని మేజారిటీ ప్రజానీకం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే అనువైన దగ్గరి మార్గం ఇదే. అయితే ప్రస్తుతం రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ, బుద్వేల్ బస్తీ, బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ, ప్రేమావతిపేట తదితర ప్రాంతాల ప్రజలు, విద్యార్థుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. 30 నుంచి 40 ఏళ్ళ గా లేని రహదారి మూసివేత తాజా పరిణామాల పై స్థానికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల సేవల కోసం వెళ్లి వారిలో అందోళనలు కలిగిస్తుంది. అయితే సదరు సంస్థకు కొద్ది కాలం క్రితం పదవీ బాధ్యతలు చేపట్టిన ఉన్నతాధికారిగా ఃరాజస్థాన్ రాజుః ఆ రాజ్యాన్ని శత్రువుల నుంచి కాపాడేందుకు నిర్మించిన ప్రకారాల మాదిరిగా మాదిరి ఈ సంస్థ ప్రాంగాణ రక్షణ ప్రహరీని భావిస్తున్నట్లుగా అక్కడ పని చేసే ఉద్యోగులే బహిరంగంగా చర్చించుకుంటున్నారని తెలిసింది. చుట్టూరా ఉన్న ప్రహరీ గోడలకు ఆ సంస్థ రహదారులకు అనుసంధానంగా ఉన్న గేట్లను రక్షణ పేరుతో మూసి వేసివేయించడం ఇక్కడ జరుగరాని శాంతిభద్రతలకు సంబంధించిన ఘోర సంఘటన ఏదైనా జరిగి ఉంటే సబబే అనుకోవచ్చు. కానీ ఎన్నడూ లేనిది తాజాగా రక్షణ పేరుతో సంస్థ గుండా ఉన్న ప్రధాన రహదారి మూసివేయడం ఎంతవరకు తెలంగాణ పాలకులే తేల్చాలి.

# రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండించండి.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలను గత 20 నెలలుగా చెల్లించకపోవడంతో వారు ఈరోజు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వందలాదిమంది పెన్షనర్లను అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. పెన్షనర్ల అక్రమ అరెస్టులను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరు వేణు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకపోవడం కనీసం వారు సర్వీస్ లో ఉన్నప్పుడు దాచుకున్న జిపిఎఫ్ సరెండర్ లీవ్ తో పాటు న్యాయంగా రావలసిన గ్రాచుటీ కమ్యూటేషన్ తదితర ప్రయోజనాలు ఇవ్వకుండా వారిని మానసిక వేదనకు గురి చేయడం ప్రభుత్వానికి సరికాదని ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని బకాయిలను చెల్లించాలని




వారు డిమాండ్ చేశారు. ఎం సుబ్బయ్య. తాళ్లూరి వేణు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం. ఖమ్మం జిల్లా శాఖ.

# సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** ఈనెల 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కౌన్సిల్ సమావేశం స్థానిక మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగినది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఎన్నో కుట్ర కేసులను నిర్బంధాలను ఎదుర్కొని ఈ దేశంలో అధికారంలో ఉన్న లేకపోయినా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కార్మికుల పక్షన పీడిత వర్గాల పక్షన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన అన్నారు. అదే విధంగా ఈ దేశంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ తెలంగాణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని నిజాం నవాబును ఎదిరించి నిజామును గద్దె దింపే వరకు పోరాటం చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన కొనియాడారు మలిదశ తెలంగాణ పోరాటంలో తన వంతు పాత్ర పోషించి తెలంగాణ సాధనలో ముఖ్య భూమిక పోషించినది అదే విధంగా పార్లమెంట్



వేదికగా ఎన్నో చట్టాలను తయారు చేయించడంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడం లో ప్రముఖ పాత్ర పోషించినది ఇంత త్యాగాల చరిత్ర కలిగిన పార్టీగా ఈ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఖమ్మం నగరంలో పెద్ద బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, కార్మికులు కర్షకులు, వామపక్ష మేధావులు, పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కొతు లా పురం సర్పంచ్ కురుమిద్ద వినోద, పందుల యాదగిరి, గుండు నరసింహ, బైకని రాజు, కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, కరెంటోతూ మోత్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పార్టీని కాపాడిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కాపాడిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి అని మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..2022 ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ లేదని ప్రచారం జరుగుతున్న పరిస్థితిలో నిస్వార్థంగా మునుగోడు నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి అని గుర్తుకు తెచ్చారు.ఎన్నికల సమయంలో వేరే పార్టీ కండువాలు కప్పుకొని ఆయన చెంతకు వచ్చిన వారిది విమర్శించే స్థాయి కాదని అన్నారు..నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుండి ప్రజలకు సేవ చేస్తున్న నాయకుడు కృష్ణారెడ్డి .కృష్ణారెడ్డి వెంట తిరిగిన నాయకుడే అతనిపై దుష్ప్రచారం చేసే స్థాయి కాదని, మాటలు మానుకోవాలని హెచ్చరించారు..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులు కృష్ణారెడ్డి అని గుర్తుకు తెచ్చారు..అయితగోని సైదులు,అన్నం శ్రీశైలం,పాలుట్ల కుమార్,ఈరటి చెన్నయ్య యాదవ్,మునుకుంట్ల శ్రీను గౌడ్,బలరాం గౌడ్,నరసింహ గౌడ్,కుమార్, బోయపల్లి శ్రీను, సురిగి రమేష్,వేముల నరసింహ గౌడ్, సురిగి లింగయ్య గౌడ్,ఎంజాల మధు, చేపూరి కిరణ్ పాల్గొన్నారు.



## కెవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** కెవిఆర్హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం, రాజపేటతండా గ్రామపంచాయతీ నందు, ఫౌండేషన్ చైర్మన్, సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి, ఆయన తమ్ముడు అల్వాల్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం, రక్తధాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొడాల బ్రదర్స్ మాట్లాడుతూ, రక్తం దొరకక ఏ ఒక్కరూ కూడా మరణించకూడదని, అత్యవసర సమయంలో రక్తం దొరకక చాలా మంది ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రక్తధానం చేసిన వారికి అయిదు లక్షల, ప్రమాద భీమాను అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రక్తధానంపై ప్రజలు అపోహలు వీడాలని, ఆరోగ్యవంతులైన వారు రక్తధానం చెయ్యడం వల్ల, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మనకు తెలిసిన వారు ఎంతో మంది, రక్తం దొరకక మృత్యువాత పడిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ, యువత తరచూ రక్తధానం చెయ్యాలని వారు సూచించారు. మన రక్తంతో మరో వ్యక్తి బ్రతుకుతున్నారంటే, ఎంతో పుణ్యం చేసినట్లేనని అన్నారు. కొడాల బ్రదర్స్ ఇప్పటికే ఇలాంటి ప్రజా సేవలు ఎన్నో చేసి ఉన్నారు. ఈ రక్తధానంతో వారిని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు..

## క్యాతనపల్లి పురపాలక ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశం

**రామకృష్ణాపూర్ జనవరి5 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ ఆదేశాల మేరకు జనవరి 1న క్యాతనపల్లి పురపాలక సంఘం పరిధిలోని 22 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా అధికారికంగా విడుదల చేశారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించే ందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమ వారం క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలను అధికారులకు తెలియజేశారు.



# జనవరి18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మకూరు(ఎం)మండల కౌన్సిల్ సమావేశం పివిస్ గార్డెన్లో కూరెళ్ళ మచ్చగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు సానుభూతిపరులు వేల సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. నాటి స్వాతంత్ర ఉద్యమం నుండి మొదలుకొని కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది మృతవీరులైనప్పటికీ వెనుకకు తగ్గకుండా సమరశీల పోరాటం నిర్వహించి నైజాం నవాబులు పారదోలడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. దున్నేవానికి భూమి, భూపోరాటాలు, భూదానాలు చేసి పేదల పక్షన నిలిచిందని ఆయన అన్నారు.కార్మికుల కర్షకుల పక్షన నిలిచి ప్రతినిత్యం ప్రజా సమస్యల మీద పోరాడుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పోరాటాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమాని హరిశ్చంద్ర, చేనేత సంఘం రాష్ట్ర నాయకులు పాసికంటి లక్ష్మనరసయ్య, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శులు ఎండి నయీమ్, బత్తిని నరేష్, మండల కార్యవర్గ సభ్యులు గుర్రం రాజమణి, జక్కు దయాకర్ రెడ్డి , కసరబోయిన సత్తయ్య, కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య, కౌన్సిల్ సభ్యులు మజ్జిగ నరసయ్య, సుల్తాన్ పురుషోత్తం, సోమనబోయిన నరసింహ, దుర్గపతి నరసయ్య, తాళ్లపల్లి నర్సయ్య, సుదగాని పృథ్వీరాజ్, కొమ్ము కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా చమురు దోపిడీ చేసేందుకే అమెరిక దుర్మార్గం




-- వెనిజులాపై అమెరికా దాడిని ఖండించండి

-- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

**భూదాన్ పోచంపల్లి, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యని ట్రంప్ ఆదేశాలతో అరెస్ట్ చేసి ఆ దేశంపై అక్రమంగా దాడి చేయడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తు ఖండిస్తుందని చమురు దోపిడి చేసేందుకే అమెరిక ఈ దుర్మార్గానికి పాల్పడిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు. సోమవారం సిపిఎం పోచంపల్లి మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణంలోని చౌటుప్పల రోడ్డులో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ దాడితో అమెరికా సామ్రాజ్యవాద ధోరణి బయటపడిందని అన్నారు. వెనుజుల మీద దాడి తర్వాత ట్రంప్ కు ముకుతాడు వేయకుంటే ప్రపంచానికే ప్రమాదమని తెలిపారు. ఒక దేశ అధ్యక్షున్ని అరెస్టు చేయడం అమెరికా సామ్రాజ్యవాద వైఖరికి పరాకాష్టని విమర్శించారు. అమెరికా బరితెగింపు, బడా కార్పొరేట్ గుత్తాధిపత్యాన్ని ప్రపంచమంతా వ్యతిరేకించాలని తెలిపారు. వెంటనే అరెస్ట్ చేసిన ఆదేశ అధ్యక్షుడు మధురో వారి భార్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దుచ్చేరియల పైన ఐక్యరాజ్యసమితి వెంటనే కలుగచేసుకోవాలని కోరారు. అమెరికా సామ్రాజ్యవాద చర్యలు ప్రపంచ ప్రజాస్వామ్యానికి నష్టదాయకమని తెలియజేశారు. భారత ప్రభుత్వం కూడా వెంటనే ఈ చర్యని ఖండించాలని నర్సింహ సూచించారు.ఇఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, గూడూరు రామిరెడ్డి, పోన్నమోని కృష్ణ, మండల కమిటీ సభ్యులు కల్గూరి బిక్షపతి, సీనియర్ నాయకులు సిలువేరు లాలయ్య , కొట భూపాల్ రెడ్డి, రజినీ కాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు లక్ష్మ కిష్టయ్యని సన్మానించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ఏఎన్ఎంలు

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజున గ్రామ పంచాయతీ సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బి కలమ్మ, ఏఎన్ఎంలు ఎన్ జయలక్ష్మ, పరకాల మమత, ఆశావర్కరు రాచమల్ల రజిత, వీబికె ఎన్ సరిత నూతన గ్రామ పంచాయతీ సర్పంచు కోన్న లక్ష్మకిష్టయ్యని శాలువాతో సన్మానించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, వార్డు సభ్యులు కోన్న మమత, కోన్న శైలజా,ఎఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, వేముల రాములమ్మ పాల్గొన్నారు.





# స్లాట్ వల్ల రైతన్నలకు తప్పని తిప్పలు

## కార్తికేయ కాటన్ మిల్లు దగ్గర రైతుల ధర్నా

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** స్లాట్ వల్ల సీసీఐ అధికారులు ఇబ్బందులు పెడుతూ పత్తి కొనుగోలు చేయడం లేదని మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ మిల్లు దగ్గర రైతులు ధర్నాకు దిగారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..స్లాట్ ద్వారా అమాయకమైన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..సంబంధిత అధికారులు వెంటనే రైతులను ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు చేయాలని కోరారు..

# ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో 63కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల దాకుతండా పరిధిలో కోపులతండాలో రైతులు విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యతో బాధపడుతున్న రైతులు సర్పంచ్ కరెంటోత్ శ్రీనివాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే మునుగోడు అభివృద్ధి ప్రదాత రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో 63కేవీ ట్రాన్స్ఫర్మర్ ను ఏర్పాటు చేశారు. దీంతో ఓవర్ లోడ్ సమస్య తీరడంతో రైతులు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# మూడవ వార్డు సభ్యురాలు ప్రసన్నను సన్మానించిన రజక సహకార సంఘం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఎన్నికలలో మూడవ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన రజక జాతి ఆడబిడ్డ, పైళ్ళ ప్రసన్న ప్రశాంతును సోమవారం రోజున ఆత్మకూరు(ఎం)రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఉపాధ్యక్షులు ఎలిమినేటి నరేష్,ప్రధాన కార్యదర్శి పైళ్ళ ప్రశాంత్,మాజీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ మరియు ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఎలిమినేటి నాగేష్, సభ్యులు ఎలిమినేటి ఎలేందర్,పోతుగంటి ఉప్పల య్య, వేలుమకన్న స్వామి, ప్రశాంత్,ఎలిమినేటి యాదయ్య, నరసయ్య, సత్తయ్య, పుల్లయ్య, చంద్రయ్య, యాదయ్య, రవి అభి,రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.






## 11న వరంగల్ ఃసింహ గర్జనః ను విజయవంతం చేయండి: ఓసీ జేఏసీ పిలుపు...!

జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్): జగిత్యాల పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే 11వ తేదీన వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన ఃసింహ గర్జనః బహిరంగ సభను విజయవంతం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.?సమావేశం అనంతరం ఓసీ జేఏసీ మిత్రబృందం జగిత్యాల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు) సర్టిఫికెట్లు పొందే క్రమంలో అధికారులు పెడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల పేరుతో కాలయాపన చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వారు కోరారు.?ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కట్టుకం భాస్కర్, పెంబట్ల వాసవి దేవాలయం చైర్మన్ ఎం. రాజన్న, వాణి నగర్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఎల్లంకి రమేష్, పాత్రికేయులు అల్లాడి రాము, వీరేశం శ్రీనివాస్, ఆనందరావు, సురేష్ మరియు ఇతర ఓసీ సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యకేంద్రంలో భోజన పంపిణీ

మునుగోడు క్రైమ్ మిర్రర్ : లయన్స్ క్లబ్ మునుగోడు ఆధ్వర్యంలో ఆకలి సేవ వారంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సహాయకులకు భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు..లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారబోయిన రవి మాట్లాడుతూ సమాజంలో ఆకలిని తగ్గించడమే లక్ష్యంగా వారంలో ఆకలి సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నిరంతరం భవిష్యత్తో నిరంతరం సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు..జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్ దశరథ ,గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ లు పాల్గొని అభినందించారు..డాక్టర్ నర్మద, డాక్టర్ మాధురి,ట్రెజరర్ లయన్ మిరియాల వెంకటేశం, సోషల్ టూర్ చైర్మన్ లయన్ మిరియాల శ్రీనివాస్, కో చైర్మన్ నారబోయిన సుధాకర్, క్లబ్ సభ్యులు, రోగులు పాల్గొన్నారు..



# ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్**

సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(క్రైమ్ మిర్రర్): పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ అన్నారు. మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన దండు పుల్లారెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం సర్పంచ్ తోటకూరి శంకర్ తో కలిసి పుల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల ప్రశాంత్, వార్డ్ మెంబర్లు అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, బొడ్డు అలివేలు మల్లేష్,వివిధ పార్టీల నాయకులు జక్కల విక్రమ్,నల్లవెల్లి ముత్యాలు,వరికుప్పల ఇద్దయ్య,మారగోని నాగరాజు,పాశం శంకర్ రెడ్డి, నన్నూరు జగన్ రెడ్డి,చిలువేరు శివ,లక్ష్మయ్య, అంజయ్య, జంగయ్య, రాములు, బాలయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ సారూ...కనికరించండి

**పండుటాలకు కు న్యాయం చేయండి**

రామన్నపేట, జనవరి 05(క్రైమ్ మిర్రర్): కూటికి దూరమై, కాటికి దగ్గరౌతున్న పండుటాకులైన వయోవృద్ధులకు న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ను సీనియర్ సిటిజన్స్ చేతులెత్తి వేడుకుంటున్నారు. సోమవారం రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మల్లెబోయిన మీనమ్మ, నడవలేని స్థితిలో కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ సార్ ను న్యాయం చేయాలని వేడుకుంది. మీనమ్మ కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరినీ పెంచి పెద్ద చేసింది. తన భర్త మల్లెబోయిన లచ్చయ్య మరణం తరువాత కష్టాలు ప్రారంభం అయ్యాయి. తాను, తన భర్త కష్టపడి సంపాదించిన భూమిని సర్వే నంబర్ 331 లోని భూమిని తన కుమారులిద్దరూ సమంగా పంచుకొని, వారి భార్యల పేర్ల మీదకు మార్చుకున్నారు. మీనమ్మ తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమి సర్వ నెంబర్ 251 లోని భూమిని, తనకు బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని చెప్పి సంతకం చేయించుకొని వేరే వారికి అమ్ముకున్నారు. దీంతో భూమిని కోల్పోయిన మీనమ్మ ను నిర్లక్ష్యం చేయడంతో చిన్న కూతురు కత్తుల యాక లక్ష్మి వద్దనే గత కొన్ని సంవత్సరాలుగా ఉంటుంది. ఇటీవల మీనమ్మ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో పెద్ద మనుషులు కొడుకులను పిలిపించి అడగ్గా, మా అమ్మతో సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో మీనమ్మ గత నెల ఆరున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలువగా చౌటుప్పల్ ఆర్డీవో దగ్గరకు పంపించాడని మీనమ్మ చెబుతుంది. ఆర్డీఓ విచారణ చేసి మీనమ్మ పోషణకు, వైద్య ఖర్చుల నిమిత్తం వయోవృద్ధులు సంరక్షణ చట్టం -2007 ప్రకారం కొడుకులు మీనమ్మ కు పోషణకు వైద్య ఖర్చులకు గానూ కొంత నగదును ఇవ్వాలని ఆదేశించారు. కానీ కొడుకులిద్దరూ ఆర్డీవో ఆదేశాలు బేఖాతరు చేసారు. దీంతో ఆర్డీవో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేయాలని లేఖ రాశారు. మీనమ్మ రామన్నపేట పోలీసులను కలువగా, వారు కేసు నమోదు చేయడం లేదని, జిల్లా కలెక్టర్ ను కలవాలని చెప్పడంతో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు వచ్చిన మీనమ్మ తన గోడును కలెక్టర్ కు చెప్పుకొని విలపించింది. తనకు ఆరోగ్యం సహకరించడం లేదని, ఎడమ కాలు వేలుని తీసి వేయాలని డాక్టర్లు చెప్పారని, తన పోషణకు వైద్య ఖర్చులకు చాలా ఇబ్బందిగా ఉందని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంది. తన కుమారులైన మల్లె బోయిన లింగయ్య, కోడలు మల్లె బోయిన ముత్తమ్మ, మనుమలు మల్లె బోయిన లక్ష్మణ్, మల్లె బోయిన హేమేంద్ర, మల్లె బోయిన గణేష్ లపై చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్ ను కోరారు.





# లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు

గుండాల, జనవరి 05(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వెల్మజాల గ్రామపంచాయతీ వద్ద జిల్లా వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో cలూయి బ్రెయిలీc ఫ్రెంచ్ విద్యావేత్త ప్రపంచ అంధులకు జ్ఞాన కవటాలను ప్రసాదించిన సృష్టికర్త, ఆ మహనీయుని పుట్టినరోజు సందర్భంగా సోమవారం నివాళులు అర్పించడం జరిగింది. చిన్నతనములోనే ప్రమాదవశత్తు రెండు కళ్ళను కోల్పోయి, తన4వ ఏట పూర్తిగా అంధునిగా మారినారు. అసాధారణ ప్రతిభగల సామర్థ్యాలు కలిగిన వ్యక్తిగా రాణించి అప్పటికి అమలులో ఉన్నc లైన్ టైపుc పద్ధతిలో చదువుకొని 17 సంవత్సరాల వయసులోనే అదే స్కూల్లో ప్రొఫెసర్గా నియమించబడ్డాడు. అలాగే బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి, అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను, అంకెలను ,సంగీత చిహ్నాలను రూపొందించాడు. ఈ లిపి ప్రపంచవ్యాప్తంగానేడు అంధులకు ఒక వరంగా మారినది. దీని కారణంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించుట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవిత శ్రీనివాస్ , ఉప సర్పంచ్ కచ్చిగళ్ల. మహేందర్ , సామాజిక వేత్త నీరటి పురుషోత్తం, సంఘబంధం అధ్యక్షురాలు రేణుక, మంజుల, సువర్ణ, పరుశురాములు, వెంకటయ్య, రాగయ్య, స్వామి, ప్రమోద్, గ్రామ యువకులు, వికలాంగులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ప్రత్యేక కృతజ్ఞతలు ఎస్సై. బడే సాబ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ శాసనసభ సమావేశాల్లో శాసనమండలిలో తురక కాశ కార్మికుల సమస్యలు వారికి కల్పించాల్సిన ప్రాథమిక వసతులు, భద్రతా సౌకర్యాలపై గళం ఎత్తి మాట్లాడిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు తురక కాశ కార్మికుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్సై. బడే సాబ్. తురక కాషా సమస్యలు కార్మికుల జీవన భద్రత, సంక్షమ పథకాలు, ప్రమాద బీమా, 50 సంవత్సరాలు నిండిన తుర్కకాశ కార్మికులకు ఆసరా పెన్షన్ మంజూరీ తో పాటు సామాజిక భద్రత ఈ అంశాలపై శాసనమండలిలో స్పష్టంగా ప్రస్తావించినందుకు మీకు మా అభినందనలు తురక కాశ కార్మికుల గళం ఉశాసనమండలిలో ప్రతిధ్వనించింది.

# నర్సరీ పనులను ప్రారంభించిన సర్పంచు ధనలక్ష్మ చందర్ గౌడ్ ఎంపిడిఓ రాములు నాయక్



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నర్సరీని స్థానిక నూతన సర్పంచు బీసు ధనలక్ష్మ చందర్ గౌడ్ మరియు ఎంపిడిఓ రాములు నాయక్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్, టీఏలు జే యాదిరెడ్డి, డి శ్రీశైలం గౌడ్,పంచాయతీ కార్యదర్శి అంబోజు శేఖర్,మాజీ సర్పంచు బీసు చందర్ గౌడ్,కోరే బిక్షపతి,బండారు సత్యనారాయణ,తవిటి రాజు, నోముల యాదగిరి నేత,మహేశ్వరీ,తదితర నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాగ్ యూత్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన స్వాగ్ యూత్ క్రీడాకారులకు జెర్సీలు,రెండు బ్యాట్లు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్. ఈ సందర్భంగా బండమీది కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్క క్రీడాకారులకు యువతకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బండమీది రాజు,గంజి సునీల్, జోక్ శంకర్, పిట్ట సుధాకర్, బండమీది రాఘవేందర్, గండూరి అంబర్నాథ్ క్రీడాకారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**ఎస్పీ రోహిత్ రాజు.**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 05:** జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ _మెరాలను ఏర్పాటు చేసుకుని, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు.బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ _మెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎటిఎం ల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరపునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. గత ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపిక పోటీలు జరిగాయి. అండర్– 10 విభాగంలో 300 మీటర్ల పరుగు పందెంలో నాలుగవ తరగతి విద్యార్థి సౌరవ్ మహాకుడ్, అండర్ –14 భాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో 6వ తరగతి విద్యార్థిని చింతకాయల నిత్య, 400 మీటర్ల పరుగు పందెంలో 3వ తరగతి విద్యార్థి విక్రాంత్, అండర్ - 14 విభాగంలో 60 మీటర్ల లాంగ్ జంప్ లో 8వ తరగతి విద్యార్థి సాయి ప్రణీత్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు కన్నెబోయిన లింగస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# కలెక్టర్ వినతి పత్రం అందజేత

**చేకూరి గణేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కాపర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సొంత భవనాన్ని మంజూరు చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కలిసి అద్దె భవనంలో కేంద్రాన్ని నిర్వహించడం వలన బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వృద్ధులకు అనేకమంది ఇబ్బందులు పడుతున్నందు వలన వెంటనే సొంత భవనాన్ని మంజూరు చేసి త్వరగా పూర్తిచేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కలిసి గ్రివేన్స్ డే లో చేకూరి గణేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కలసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దు: సర్పంచ్ పాలకూరి రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు లోని ఒకటవ వార్డులో పారిశుద్ధ్య పనులు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ,సైక్రటరీ రాజశేఖర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు..ప్రతి ఒక్కరు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని అన్నారు.పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించొద్దు అని సూచించారు..4 వార్డులో,9 వార్డులో రోడ్లకు ఇరువైపుల ఉన్న కంప చెట్లను జేసీబీ సహాయంతో వార్డు సభ్యులు తీయించారు..వార్డు సభ్యులు అబ్బనగొని బాలకృష్ణ,పందుల రంజిత్,పందుల స్వామి,పందుల రాజేష్,పందుల లింగస్వామి పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 05:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన_మెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ గారి 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న "వీల్స్ ఆన్ ఫ్రీ మీల్స్ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూ తమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని




ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## కోడి పిల్లలు పంపిణీ చేసిన మునుగోడు సర్పంచ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో మహిళా సంఘాలకు అందిస్తున్న (లోన్ ద్వారా)పెరటి కోళ్లను సర్పంచ్ పాలకూరి రమాదేవి మహిళలకు అందజేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పెరటి కోళ్లను సాధుకోవాలని సూచించారు. ఆరోగ్యాని దృష్టిలో పెట్టుకొని జాగ్రతలు తీసుకొన్నారు. ఏపీఎం గోసుల భాస్కర్, సీసీ వసంత,సంఘబంధం అధ్యక్షరాల్లు చంద్రకళ,మాధవి, వివఏ లు ఆలియా,కరుణశ్రీ,శ్రీను ,మహిళలు పాల్గొన్నారు..

# డంపింగ్ యార్డ్ ని తొలగించాలి

**--- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసే చెత్త డంపింగ్ కేంద్రంను ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చెత్త డంపింగ్ స్థలాన్ని మార్చాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చేసే నిరసన కార్యక్రమాలకు సోమవారం నాడు సిపిఎం బృందం సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో ఉన్న గుట్ట (కుందేటి ఏన) ప్రాంతంలో పట్టణంలోని చెత్త అంతా తీసుకవచ్చి పోయడం వల్ల ఈగలు, దోమలు పెరగడంతో పాటు ప్రజలు అంటు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్యలను మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకించింది సిపిఎం అని అన్నారు. చెత్త డంపింగ్ చేయడానికి ప్రత్యామ్నాయ స్థలాలు, మార్గాలను అధికారులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు అన్వేషించాలని కోరారు.దుర్వాసన , రోగాల బారిన ప్రజలు పడకుండా డంపింగ్ కేంద్ర స్థలాన్ని మార్చకపోతే రాజకీయాలకు అతీతంగా ఆందోళన, పోరాటాలు



చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,ఐతరాజు నర్సింహా, ఐతరాజు యాదయ్య,పాలమాకుల అర్జున్,చొప్పరి లింగయ్య, అంబేద్కర్ వాది రుద్రవరం సునీల్,కాంగ్రెస్ నాయకులు గంగాపురం లింగస్వామి,రెమిడాల నర్సింహా, బిజెపి నాయకులు కన్నెబోయిన మహా లింగం, బిఆర్ యస్ నాయకులు అమరోజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన విజయ్ కుమార్ కి సన్మానం...



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 05 :** గత 38 సంవత్సరాలనుండి ఆయుష్ శాఖలో ఉద్యోగం చేస్తున్న బొడ్డు విజయ్ కుమార్ భద్రాచలం ప్రభుత్వ యునాని వైద్యశాలలో ఏఎన్ఎంగా సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది విజయ్ కుమార్ని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన తరువాత కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని డాక్టర్లు కోరారు. ఈ కార్యక్రమం లో డా.వెంకటేశ్వర్లు, డా.లావణ్య, డా.ఉషారాణి, డా.వెన్నెల, ఫార్మాసిస్ట్ వీరయ్య, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్, కొత్తగూడెం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాపయ్య, యోగ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి.

**డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)వెంకటేశ్వర్లు.**

**అన్ని ఏరియాల జీఎం లకు డైరెక్టర్ ల సూచన.**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 05:** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయం నుండి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు మరియు క్వాలిటీ విభాగం అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) ఎ. మనోహర్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



## వారసత్వ భూమి ఆక్రమణకు కుట్ర మీడియా సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న వృద్ధురాలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ )జనవరి 5 :** నానమ్మ, తాతయ్యల నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న కొంతమంది బెదిరింపులకు గురిచేస్తున్నారని, కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారని, వారి నుండి తనను కాపాడి న్యాయం చేయాలని వైరా పట్టణంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు కిలారు పద్మజ కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలోని సర్వే నెంబర్ 1లో 963 చదరపు గజాలుండగా అందులో వారసత్వంగా, కోర్టు ద్వారా 465 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. ఆ స్థలాన్ని నా కూతురు మద్దిపాటి చంద్రలేఖకు పసుపు కుంకుమ కింద బహుమతిగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చానని తెలిపారు. 2024, జూలై 25న తమకు కొంతమంది వ్యక్తులు వచ్చి నా మీద దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు మాకు తగు న్యాయం చేయాలని కోరారు.



# దేవరకొండ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్..

**దేవరకొండ టౌన్ జనవరి 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో దేవరకొండ మండల సర్పంచుల ఫోరం కమిటీని కనుక్కోవడం జరిగింది. ఈ కమిటీ లో సర్పంచుల ఫోరమ్ దేవరకొండ మండల అధ్యక్షులుగా మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ ఉపాధ్యక్షులుగా చాట్ల రమాదేవి రాములు తెలుగుపల్లి సర్పంచ్ చల్లమల విజయ్ గౌడ్ తాటికోల్ సర్పంచ్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ శ్యామలయ్య కాసారాం సర్పంచ్ సహాయ కార్యదర్శి నేనవత్ కవిత లచ్చిరామ్ నాయక్ సూర్యతండా సర్పంచ్ గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర రావు నాగవరం . బొడ్డుపల్లి సర్పంచ్ కోశాధికారి గా రత్లవత్ జగన్ నాయక్ వడిత్య తండా సర్పంచ్ ఇసి సభ్యులుగా గోపాల్ నాయక్.గణ్య నాయక్ తండా సర్పంచ్ నేనవత్ భీముడు నాయక్ వెంకట్ తండా సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి పడమటి పల్లి సర్పంచ్ కోన్ రెడ్డి శ్రీను కొండ భీమనపల్లి సర్పంచ్ వడిత్య పద్మ బాలరాజు శేరిపల్లి సర్పంచ్ ముంత విజయలక్ష్మి మల్లేష్ సర్పంచ్ ముదిగొండ పాత్లవత్ భారతి ధర్మ సర్పంచ్ పాత్లవత్ తండాలను సోమవారం రోజు దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవన్ నందు అందరూ సర్పంచుల సమక్షంలో అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..



# మల్లాపురం గ్రామ సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వార్డు సభ్యులు- కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీనివాస్

**యాదగిరిగుట్ట, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ వార్డు సభ్యులు ప్రజా దర్బార్ సందర్భంగా మల్లపురంలో ఉన్నటువంటి గ్రామ సమస్యలను పై గత రెండు సంవత్సరముల నుండి అర్హులైన పెన్షన్ దారులకి 65 సంవత్సరములు నిండి ఉండి నిరుపేద వృద్ధులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు నూతనంగా పెన్షన్లు ప్రభుత్వం ఇవ్వడం లేదు దరఖాస్తు చేసుకొని రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులకి ఇవ్వటం లేదు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మల్లాపురం గ్రామంలో 200 పైగా అర్హులైన నిరుపేదలు ఉన్నప్పటికీ ప్రభుత్వం మా గ్రామానికి 36 ఇండ్లు కేటాయించడం చాలా బాధాకరం వాటిపై మరిన్ని ఇల్లు కేటాయించాలని అదేవిధంగా గత ప్రభుత్వంలో సాంక్షన్ అయినటువంటి అభివృద్ధి పనులు ఆరోగ్య ఉప కేంద్రము కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ల్యాస్ చేయడం జరిగింది వాటిని తిరిగి సాంక్షన్ చేసి నిధులు కేటాయించాలని వార్డు సభ్యులు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ సభ్యులు శిఖ శ్రీనివాస్ , 6వ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ పాల్గొన్నారు



# నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి మండల స్థాయి క్రీడోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో కీర్తిశేషులు బీసు లక్ష్మమ్మ-నర్సయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కోడలు-కుమారులు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి-చందర్ గౌడ్ ఆర్థిక సాయంతో నిర్వహించే సంక్రాంతి మండల స్థాయి క్రీడోత్సవాల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా మొదటి రోజు తేదీ:14-01-2026 భోగి నాడు ఆత్మకూరు(ఎం)గ్రామ మహిళలందరికి ముగ్గుల పోటీలు కలవని పోటీలో గెలుపొందిన వారికీ మొదటి బహుమతిగా 5016 రూ ఒషీల్డ్,రెండవ బహుమతి 4016 రూంషీల్డ్, మూడవ బహుమతి 3016 రూ ఒషీల్డ్,నాల్గవ బహుమతి 2016ఒషీల్డ్ మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతి ఇవ్వబడం జరుగుతుంది.అలాగే రసాకసి, కుర్చీ ఆటలు కూడా ఉన్నాయి. రెండవ రోజు మరియు మూడవ రోజు మండల స్థాయి కబడ్డీ పోటీలు కలవని దీనిలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10016/-ఒషీల్డ్ రెండవ బహుమతి 6016/-ఒషీల్డ్ కలవు మరియు గ్రామీణ స్థాయిలో వాలీబాల్ పోటీలు కలవు దీంట్లో మొదటి బహుమతి గా 3016/-ఒషీల్డ్ రెండవ బహుమతి గా 1516/- ఒషీల్డ్,చెస్ మొదటి బహుమతి 1016/-ఒషీల్డ్, రెండవ బహుమతి 516/-ం షీల్డ్ క్యారం బోర్డ్ మొదటి బహుమతి 1016/-ఒషీల్డ్ రెండవ బహుమతి 516/-ం షీల్డ్ కలవు. ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కనుమరుగవుతున్న క్రీడలను వెలికి తీయాలని ఉద్దేశంతో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఇట్టి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆత్మకూరు(ఎం)మండల మరియు గ్రామ ప్రజాప్రతినిధులు క్రీడాకారులు క్రీడాభిమానులు, ప్రజలు పాల్గొని ఈ మండల స్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్లు జన్నాయికోడే నగేష్,యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మహదేవ రెడ్డి,అఖిల పక్ష నాయకులు కోరే బిక్షపతి,బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్,బండారు సత్యనారాయణ,లోడి వెంకటయ్య,శ్రీశైలం,పరకాల నరసయ్య,మాజీ అధ్యక్షులు పోతగాని మల్లేష్,దొంతరబోయిన భాస్కర్,ప్రతికంఠం శంతన్ రాజు, వార్డు సభ్యులు బూడిద శేఖర్, రాగటి మత్స్యగిరి,గడ్డం సతీష్, గట్టు విశాల్, పైళ్ల ప్రసన్న,నేతాజీ యువజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్యామా మల్లేష్ జన్మదిన వేడుకలు

**భువనగిరి జనవరి 05(క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర కుర్మ సంఘం అధ్యక్షులు క్యామా మల్లేష్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపూర్ సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సిఆర్ నాయకత్వంలో క్యామా మల్లేష్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా చురుకుగా తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటున్న నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి క్యామా మల్లేష్ రాబోయే రోజులో మంచి పదవులో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ నక్కల చిరంజీవి యాదవ్ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ కంచనపల్లి నర్సింగ్ రావు ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి యాదవ్ జనగాం మహేష్ పాశం మహేష్ ఎస్_ అహ్మద్ ఎస్_ యాకుబ్ పొట్ట సైదులు సాయి యాదవ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్లో ఎన్ఆర్ఐ గుమ్మి దయానంద్ రెడ్డి సోమవారం రోజున విద్యార్థులకు టూత్ బ్రష్ పేస్ట్ టంగ్ క్లీనర్ కిట్లు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు మరియు విద్యార్థులకు నేతాజీ యువజన మండలి సభ్యులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసారు.విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అధ్యక్షత వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై ఏనుగు వెంకటరామిరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రతికంఠం శంతన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి పురపాలక ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశం

**రామకృష్ణాపూర్ జనవరి5 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ ఆదేశాల మేరకు జనవరి 1న క్యాతనపల్లి పురపాలక సంఘం పరిధిలోని 22 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా అధికారికంగా విడుదల చేశారు.ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం క్యాతన పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# గాయత్రి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ జనవరి 5 న్యూస్ :** సోమవారం రోజున పెద్దపల్లి జిల్లాలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారు 50 మంది వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్ ,ఉపసర్పంచ్ కొండ శ్రావణ్ ,ఐదవ వార్డ్ మెంబర్ ఈర్ల సంతోష్ వెన్నెల , గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పంచాయితీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం పీ శారద,ఇన్చార్జి హెచ్ఎం ఆర్ స్వామి గార్లు పాల్గొనడం జరిగింది. సర్పంచ్ గంట రమేష్ మాట్లాడుతూ గాయత్రి కళాశాల విద్యార్థులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావంతో ముందుకు వచ్చి తమ గ్రామ అభివృద్ధిలో భాగం కావడం అభినందనీయమని వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తమ గ్రామాన్ని ఎంచుకున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సేవాభావం అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ ని పొందడానికి చుట్టూ ఉన్న సమాజాన్ని చదవాలని సమాజ సేవను అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్-ఎస్ మొదటి రోజులో భాగంగా జడ్పీ హైస్కూల్ ఆవరణలో కలుపు మొక్కలు తీయడం, శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్, అధ్యాపకులు ఏం డి ఖాదర్, ఎన్ ఆమని పాల్గొనడం జరిగింది.

# బొగ్గు నాణ్యత పై రాజీ లేదు: అన్ని ఏరియా జీఎంలకు సింగరేణి డైరెక్టర్ ఆదేశాలు



**మందమర్రి జనవరి 5 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, వినియోగదారులకు తగిన గ్రేడ్ బొగ్గు సరఫరా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) _. వెంకటేశ్వర్లు ఆదేశించారు.కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి సోమవారం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బొగ్గు మార్కెట్‌లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని తెలిపారు.బొగ్గు ఉత్పత్తి జరిగే గని ప్రాంతాల నుంచి వినియోగదారులకు పంపించే లోడింగ్ పాయింట్ల వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల పాటింపులో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ ఏరియాల్లో బొగ్గు నాణ్యతను మెరుగుపరచేందుకు ఇప్పటికే చేపట్టిన చర్యలపై సమీక్ష నిర్వహించి, ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) ఎ. మనోహర్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్)టి. శ్రీనివాస్‌తో పాటు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్ నల్లమల అడవులకు కోతుల తరలింపు



**సంస్థాన్ నారాయణపురం,జనవరి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల బెడదకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చెక్ పెట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, గ్రామంలోని కోతులను అడవులకు సురక్షితంగా శ్రీశైలం నల్లమల అడవుల ప్రాంతానికి తరలించారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు కోతుల దాడికి గురవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. కోతుల బెడద నుండి తమను కాపాడినందుకు నారాయణపురం గ్రామ ప్రజలు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోతులతో పాటు కుక్కల నివారణకు కూడా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడుంబా రహిత సమాజమే లక్ష్యం: ఎస్సై భూమేష్

**రామకృష్ణాపూర్ జనవరి 5 (క్రైమ్ మిర్రర్) :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గుడుంబా,లిక్కర్ విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గుడుంబా, అక్రమ లిక్కర్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించిన పోలీసులు, వారిని మందమర్రి తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై ఎల్. భూమేష్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో గుడుంబా, అక్రమ లిక్కర్ రహిత సమాజం లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తులపై కఠినమైన నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలకు సంబంధించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు.




# అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన జెతీష్



**మద్దిరాల (క్రైమ్ మిర్రర్):** కరాటే ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రియేటివ్ కరాటే డు వారు వరంగల్ నందు నిర్వహించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 34 వ వార్షికోత్సవ కరాటే పోటీలలో మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన మీసాల ఎల్లేష్, మమత ల కుమారుడు మీసాల జెతిష్ కరాటే పోటిల్లో పాల్గొని కుమితే విభాగంలో ద్వితీయ స్థానం (వెండి పతకం ), కత విభాగంలో ద్వితీయ స్థానం ( వెండి పతకం ) సాధించాడు. ఈ సందర్భంగా కోచ్ మాస్టర్ మహేష్ నాయక్ మాట్లాడుతూ.. భవిష్యత్ లో మరింత కఠోర సాధన చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరిన్నో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.జతీష్ తల్లితండ్రులు మాట్లాడుతూ.. కరాటే విభాగంలో అంతర్జాతీయ ప్రతిభ చాటటం సంతోషకరం అని ,పుట్టిన ఊరుకు, గురువులకు మంచి పేరు తెవాలని ఆకాంక్షంచారు.

# భరత్ భూషణ్ అగర్వాల్ ఫౌండేషన్ వితరణ

**చౌటుప్పల్.జనవరి 5. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భరత్ భూషణ్ అగర్వాల్ ఫౌండేషన్ సౌజన్యంతో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.రమేష్ విద్యార్థులకు పెన్నులు, బిస్కెట్లు సోమవారం పంపిణీ చేశారు. విద్యావేత్తలు శుభకరరావు,ఆనందం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస్త రియర్ పాఠాలు బోధించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మ తనూజ, మంజుల, పూలమ్మ,యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.



# బీబీనగర్ ఎయిమ్స్ ను సందర్శించి,పనుల పురోగతి పై సమావేశం నిర్వహించిన బోర్డు సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ



**బీబీనగర్, జనవరి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఎయిమ్స్ బోర్డు మెంబర్,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, ఎయిమ్స్ అకడమిక్ డీన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స్ మెడికల్ సూపరిండెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రసంటేషన్ ద్వారా బీబీనగర్ ఎయిమ్స్ లో జరుగుతున్న పనుల పురోగతి, అందిస్తున్న సేవలను బోర్డు సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకి వివరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్.దఎయిమ్స్ లో అందిస్తున్న ఓపీ సేవలు, టెస్టుల పోగ్రెస్, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం,ఆడిటోరియం, వివిధ విభాగాల లాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగ్ ల పనులు ప్రణాళికబద్దంగా టైం డెడ్ లైన్ పెట్టుకొని పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎయిమ్స్ లో కొనసాగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రస్తుతం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు మెరుగుపరచడంతో పాటు, పూర్తి స్థాయి వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ,కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చేస్తున్న కృషికి ఎయిమ్స్ బోర్డు మెంబర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎయిమ్స్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తె ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందుతాయని,ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో సేవలు, తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుతాయని అంతేకాక కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం తో పాటు ఆరోగ్య శ్రీ సేవలు కూడా ఎయిమ్స్ లో అందుబాటులో ఉన్నాయని త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతాయని ఎంపీ డీకే అరుణ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఎయిమ్స్ బోర్డు సభ్యులు ఎంపీ డీకే అరుణ ని బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి, బీబీనగర్ ఎయిమ్స్ మెమెంటో బహుకరించారు. బీబీనగర్ ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో మొక్కలు నాటిన ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ రూల్స్, భద్రతపై విద్యార్థులకు అవగాహన



**ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం. ప్రతి ప్రయాణం సురక్షతం :ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ జనవరి 5 న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో "అరైవ్ అలైవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు.రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. సురక్షత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షతంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ ఐ రవీందర్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మ లు పాల్గొన్నారు





# రాష్ట్ర స్థాయికి ఎంపికైన పుల్లెంల విద్యార్థులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** జనవరి 2,3 వ తేదీలో నల్గొండ లో జరిగిన జిల్లా స్థాయి పర్యావరణ ప్రాజెక్టుల ప్రదర్శన లో పుల్లెంల జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ. పూజిత 9 వ తరగతి సేంద్రియ వ్యవసాయం,_. శ్రీ వాణి 9వ తరగతి సౌరశక్తి వినియోగంతో పత్తి తీయుట విద్యార్థుల ఎగ్జిబిట్లు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. 7,8 తేదీల్లో కామారెడ్డి లో జరిగే వైజ్ఞాని ప్రదర్శనలో పాల్గొనుటకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ముక్కాముల వెంకన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సోమవారం హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ చెడు బుద్ధి ఉషయ్య వార్డ్ మెంబర్ భూతరాజు బాలరాజు, గ్రామ సెక్రటరీ ఉన్నారు. ఈ కార్యక్రమం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రేపటి మన భవిష్యత్తుకు విద్య ప్రధానమైన ఆయుధమని విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో అధిరోహించాలన్నారు. తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యం....

**ప్రజాహితమే పరమావధిగా పనిచేస్తాం**

**వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్...**

**క్రైమ్ మిర్రర్, ప్రత్యేక ప్రతినిది:** రామన్న పేట మండలం వెల్లంకి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని సర్పంచి రాధ శ్రీనివాస్ దంపతులు పేర్కొన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. తమకు ఓటు వేసి ఆశీర్వదించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. గ్రామానికి ఏం చేయాలో ఇప్పటికే గుర్తించామని వాటన్నిటిని చేసే వరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. పదవి లేనప్పుడే ఊరు గురించి ప్రజల గురించి ఆలోచించామని ఇప్పుడు పదవి రావడంతో బాధ్యత మరింత పెరిగింది అన్నారు. సమస్యలను ప్రజలు నేరుగా వచ్చి తమకు తెలియజేయవచ్చు అన్నారు. తాము సంపాదించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత మేలు చేయాలని ఇడెం స్వరూప సేవా సంస్థ ద్వారా ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్టుగా తెలిపారు. ఇకపై నుంచి కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా హితమే పరమావధిగా పనిచేస్తూ ముందుకు సాగుతామన్నారు. గ్రామ అభివృద్ధితో పాటే పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా, ఓ చేనేత పారిశ్రామికవేత్తగా పద్మశాలీయుల, చేనేతల సంక్షమం కోసం కూడా కృషి చేస్తూనే ఉంటానని ఇడెం శ్రీనివాస్ తెలిపారు.

